

చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -336 ఆదివారం 12 ఏప్రిల్ 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర





**నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం**

**2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు**

**42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్**

**బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం**

**పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు.

మిగతా 2లో.

## ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

**ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?**

**లెబనాన్ విషయంలో అస్పష్టత**





**ఇస్లామాబాద్ : ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి.

మిగతా 2లో.

## మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

**-అధికారంలోకి వస్తే బెంగాల్‌లో అమలు చేస్తాం**

**-ఎన్నికల సభలో ప్రకటన**



**జంగీపూర్ : ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడి మరోసారి విద్వేష రాజకీయాలకు తెరతీశారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే లక్ష్యంగా యూనిఫాం సివిల్‌కోడ్ (యుసిసిసి) అంశాన్ని ప్రస్తావించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ

మిగతా 2లో.

## మోడీ, రాహుల్ సంభాషణ..

**పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..**

**మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి**

**పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్ద నివాళి కార్యక్రమం**

**కాసేపు పలు విషయాలపై మాట్లాడుకున్న మోదీ, రాహుల్**



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళు లర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

మిగతా 2లో.

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**రూ.15 వేల కోట్ల విలువైన 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**

**హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఆపరేషన్**


**కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ ఫెన్సింగ్**

**ముఖీం గెస్ట్‌హౌస్‌తో పాటు ఫామ్‌హౌస్ నేలమట్టం**



2లో.

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



**న్యూఢిల్లీ,ఏప్రిల్11: :**మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

**సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం**



**అమరావతి, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది,

మిగతా 2లో.

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా.. అవి కెసిఆర్ ఎన్నికలే

**కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు -అనేక హామీలతో రేవంత్‌డబ్బా**

**నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం -ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్**

**హైదరాబాద్,ఏ ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు



మిగతా 2లో.

# ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

**మొదటిపేజీ తరువాయి**

ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది.ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

**తొలుత పాక్ ప్రధానితో భేటీ**


ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలోని అమెరికా బృందం, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గలిబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం తొలుత పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో విడివిడిగా భేటీ అయ్యాయి. అనంతరం ఇస్లామాబాద్ నగరంలోని ఒక ఫైవ్ స్టార్ హోటల్ వేదికగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి. తొలుత వేర్వేరు గదుల్లో కూర్చున్నారు. వారు పాకిస్తాన్ అధికారుల ద్వారా పరస్పరం సందేశాలను ఇచ్చి పుచ్చుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ అనంతరం ముఖాముఖి సమావేశమయ్యారు.

**అమెరికా, ఇరాన్ ప్రతినిధులు వీరే**

అమెరికా ప్రతినిధి బృందంలో వైస్ ప్రెసిడెంట్ జె.డి వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సలహాదారు, అల్లుడు జేర్డ్ కుష్నెర్ ఉన్నారు. ఇక ఇరాన్ ప్రతినిధి బృందంలో ఆ దేశ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఉన్నారు. అమెరికా ప్రతినిధి బృందం ప్రత్యేక విమానంలో శనివారం తెల్లవారుజామునే ఇస్లామాబాద్‌కు చేరుకుంది. ఇక ఇరాన్ ప్రతినిధులతో కూడిన విమానం శుక్రవారం రాత్రి పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించగానే, దాని చుట్టూ యుద్ధ విమానాలను మోహరించి ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్(అవాక్స్)తో పాకిస్తాన్ వాయుసేన భద్రతను కల్పించింది. ఇరాన్ విమానం ఇస్లామాబాద్‌కు చేరుకునే వరకు ఇదే విధమైన పకడ్బందీ పహారాను అందించారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**



కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఃయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**అమీన్‌పూర్ ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**



అనతికాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రా నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్‌ను నిర్వహించింది. 861 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రాతో కలిసి రెవెన్యూ, మున్సిపల్ శాఖలు కాపాడాయి. ఈ భూమి విలువ మార్కట్లో రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. పేదవాడి పక్షాన నిలబడే ఒక అభయహస్తం అని అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ సాక్షిగా హైడ్రా నిరూపించింది. సాధారణంగా కూల్చివేతలు జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలిచే ప్రజలు, ఇక్కడ మాత్రం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం గమనార్హం. దశాబ్దాలుగా సామాన్యుల కండ్ల ముందే ప్రభుత్వ భూమిని చెరబట్టిన భూ బకాసురుల అహంకారాన్ని కూల్చివేసింది.పేదవాడు కట్టుకున్న చిన్నపాటి గూడుకు హైడ్రా అండగా నిలిస్తే.. రూ.వేల కోట్ల ప్రభుత్వ సంపదను కాపాడే క్రమంలో అది వజ్రాయుధంలా మారింది. అదే సమయంలో తమ ఇండ్లు సురక్షితంగా ఉన్నాయని తెలుసుకున్న ఐలాపూర్ వాసుల కండ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. శనివారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతోపాటు ఇతర విభాగాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి. ఇప్పటికే అక్కడ ఇండ్లు కట్టుకుని ఉన్న వారిని మినహాయించి మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇండ్లు కట్టుకున్న పేదలు, సామాన్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎప్పటికప్పుడూ అధికారులు మైక్ ద్వారా స్థానికులను అప్రమత్తం చేశారు.యథాతథ స్థితిని కొనసాగించాలనే కోర్టు ఉత్తర్వులను ఏమాత్రం లెక్క చెయకుండా ప్లాట్లుగా అమ్మేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హైడ్రా చెక్ పెట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య 861 ఎకరాలకు ఫెన్సింగ్ వేసింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా యంత్రాంగం ఈ భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఐలాపురంలోని భూముల విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని 2013లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా 2.20 ఎకరాల్లో ముఖీం సోదరుడు ఎంఏ అజీం నిర్మించిన 6 అంతస్తుల 3 టవర్లను తొలగించారు. స్విమ్మింగ్‌పూల్ సహా విలాసవంతంగా నిర్మించుకున్న ఇంటిని, చుట్టూ 40 ఎకరాల మేర గడీలు పెట్టి నిర్మించుకున్న ఫామ్‌హౌస్‌ను, గుర్రాల శాలలను తొలగించారు.

**పెండింగ్‌లో కోర్టు తీర్పులు**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని 1 నుంచి 220 సర్వే నెంబర్ల వరకూ 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. నిజాం పాలకులకు చెందినదిగా ఇది రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డులకెక్కింది. మరోవైపు ఈ భూములపై హైకోర్టులో స్టే కొనసాగుతోంది. కోర్టు తీర్పులు పెండింగ్ ఉండగా.. ఆ భూమితో ఎలాంటి సంబంధమూ లేని ముఖీంతోపాటు అతని అనుచరులు ఇష్టానుసారంగా అమ్మకాలు చేస్తుండటాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వందల కోట్ల రూపాయిల గడించడమే కాకుండా వ్యవస్థలన్నిటినీ మేనేజ్ చేసుకుంటూ కోట్లు గడించినట్లు ఆరోపణలు ముఖీం మీదున్నాయి. మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అక్కడ దాదాపు 400 ఎకరాలకుపైగా ఇండ్ల నిర్మాణాలు జరిగాయి. దాంతో పేదలు కట్టుకున్న ఇండ్లను మినహాయించి ఖాళీగా ఉన్న 861 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడారు.

**ప్రభుత్వ భూమే..**

నిజాం పాలకుల దగ్గర దివాన్‌గా ఉన్న వ్యక్తి దగ్గర ముఖీం తండ్రి పని చేసేవాడని, ఆయనతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 19 ఎకరాల భూమి ముఖీం తండ్రికి సమకూరిందని స్థానికులు చెబుతున్నారు. అయితే, ఇదంతా ప్రభుత్వ భూమే అయినప్పటికీ ముఖీం తండ్రికి చెందిన 19 ఎకరాల భూమిలో కూడా లేఔట్ వేసి అమ్మేసినట్టు చెబుతున్నారు. ఇప్పుడు ఆ 19 ఎకరాలతోపాటు.. మరో 21 ఎకరాల మేర కబ్జా చేసి ఫామ్‌హౌస్ నిర్మించినట్టు అక్కడి లే ఔట్ ప్లాట్ల యజమానులు ఆరోపిస్తున్నారు.

**పాలాభిషేకాలు.. దిష్టిబొమ్మల దహనం..**

సాధారణంగా కూల్చివేతలు జరిగినప్పుడు వ్యతిరేకత వస్తుంది. కానీ ఐలాపూర్‌లోని ఆనంద నగర్ కాలనీలో భిన్నంగా ఉంది. తమ ప్రాంతంలోని భూ బకాసురుల ఆగడాలు ఆగిపోతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి.. కబ్జాదారుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కోర్టు స్టేలు ఉన్నప్పటికీ చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలను కూల్చడం ద్వారా, చట్టం ఎవరికీ చుట్టం కాదని హైడ్రా స్పష్టం చేసింది.

**ఖాళీ భవనంలో అర్ధరాత్రి హైడ్రామా**

ఐలాపూర్ తండాలోని నివాసాలు, గ్రామంలో పేదలు కట్టుకున్న ఇండ్లను హైడ్రా టచ్ చేయలేదు. కేవలం కోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరించి నిర్మించిన లాయర్ ముఖీం గెస్ట్‌హౌస్, అతని సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భారీ అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేసింది. ఆక్రమణదారులు కూల్చివేతలను అడ్డుకోవడానికి చివరి నిమిషంలోనూ నాటకీయ పరిణామాలను తెరపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఖాళీగా ఉన్న 6 అంతస్తుల భవనంలోకి అర్ధరాత్రి కొందరిని పంపి.. వారు అక్కడ నివసిస్తున్నట్లు కలరింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. హైడ్రా అధికారులు ఈ వ్యూహాన్ని పసిగట్టి, వారిని ఖాళీ చేయించి మరీ కూల్చివేతలు పూర్తి చేశారు.

# మోదీ, రాహుల్ సంభాషణ..

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

**మొదటిపేజీ తరువాయి**

కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6-9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు. పంపిణీ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ పక్రియను నేరుగా పర్యవేక్షిస్తారు. సెలవుల్లోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషణ బాధ్యతను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వేలమంది విద్యార్థుల కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తోంది.

# మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

**మొదటిపేజీ తరువాయి**

ఆయన బెంగాల్‌లో బెంగాలీయులు మైనార్టీలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. అందుకే యుసిసిని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకునే బిజెపి మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పొందు పరిచినట్లు చెప్పారు. బెంగాల్‌లోని ప్రస్తుత టిఎంసి ప్రభుత్వం,. దాని అధినేత మమతా బెనర్జీ చొరబాటు దారుల మద్దతుపై ఆధారపడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారందరిని గుర్తించి వెనక్కి పంపివేస్తామని అన్నారు. 'మహా జంగిల్ రాజ్' పాలనకు ముగింపు పలకడానికే యుసిసి అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని, తృణమూల పాలన అంతానికి అది ఒక రోడ్‌మ్యాప్ అని చెప్పారు. మమత బెనర్జీ తన పాత నినాదం 'మా-మాటి-మానుష్'ను విడిచిపెట్టేశారని, చొరబాటు దారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా జనాభా పెరుగడమే దీనికి నిదర్శనమని చెప్పారను.


# జెఇఇ మెయిన్ తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల



**న్యూఢిల్లీ :ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్ (2026) తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) పేపర్-1 పరీక్షకు సంబంధించిన ప్రొవిజినల్ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను శనివారం రాత్రి విడుదల చేసింది. ఈ కీపై ఈ నెల 13వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఈ అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది 'కీ'తో పాటు అభ్యర్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఫైనల్ ర్యాంకులను ప్రకటించనుంది. ఈ ఏడాది జెఇఇ మెయిన్ తుది విడత పరీక్షలకు దాదాపు 11.23 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 11.06 లక్షల మంది పేపర్ -1 (బిఇ/బిటెక్) పరీక్ష రాయగా.. దాదాపు 55 వేల మంది పేపర్-2 (బిఆర్‌కె, బి ప్లానింగ్) పరీక్షకు హాజరయ్యారు. జెఇఇ మెయిన్ పేపర్-1 ఫలితాలను ఈ నెల 20 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఇటీవల ఎన్‌టిఎ ఓ ప్రకటనలో తెలిపింది.

# ఎప్పుడు ఎన్నికలొచ్చనా..అవి కెసిఆర్ ఎన్నికలే

**మొదటిపేజీ తరువాయి**



పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెళ్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు.

మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగోట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
ఆదివారం 12 ఏప్రిల్ 2026

# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి.

## -సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్.



**బయ్యారం/ఏప్రిల్ 11.(జర్నలిస్ట్ వార్త)**
సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు.జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా సింగారం పంచాయతి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సరస్వతి రాందాస్ మాట్లాడుతూ సామజిక చైతన్యం కోసం పూలే చేసిన సేవలు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్,బాధవత్ లల్యా నాయక్, గుగులోత్ బద్రు నాయక్,గ్రామ నాయకులు చెరుకుపల్లి రవి, గుగులోత్ మహేష్ నాయక్,గుగులోత్ వెంకటేష్,గుగులోత్ వీరన్న,గుగులోత్ సురేష్,బానోత్ శంకర్, బాబురావు,వంశీ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి.

## -సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ..



**బయ్యారం/ఏప్రిల్ 11.(జర్నలిస్ట్ వార్త)**మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని జగ్గుతండా సర్పంచ్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ అన్నారు. జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం పంచాయతీలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ మాట్లాడుతూడ మహిళల కోసం సతీ మణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్ట మొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవి తాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారి న వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజా న్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహాను భావుడిని గుర్తు చేసు కోవడం మాత్రమే కాద ని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులు వట్టం సావిత్రి,కంద్రాతి యాకేష్,ఈసం పావని,మక్కల దుర్గారావు,తేజవత్ రాఘవేంద్ర,గ్రామ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,బీసీ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా

# నివాళులు అర్పించిన పెద్దినేని



**బయ్యారం/ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త)**
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు.సమానత్వం, విద్యా విస్తరణ, మహిళల సాధికారత కోసం పూలే చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దినేని అన్నారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.





**బయ్యారం/ ఏప్రిల్ 11.(జర్నలిస్ట్ వార్త)**
ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని,గోవధను అంతం చేయాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రతి సంవత్సరం గో గౌరవ దినోత్సవం నిర్వహించి జాతీయ స్థాయిలో గౌరవం ఇవ్వాలని గో మాత గౌరవ ప్రచార యాత్ర నిర్వాహకులు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 27న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల శ్రీనివాస్ రావు,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
బాధితులకు సులభ సేవలు అందించాలనే ఉద్దేశంతో పోలీసులు ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వంగర ఎస్సై జి. దివ్య సిబ్బందితో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి ఆయన భార్య నుండి ఫిర్యాదు స్వీకరించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం రత్నగిరి గ్రామానికి చెందిన గుండెల్లి వెంకటయ్య (70) గత మూడేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన వెంకటయ్య, అక్కడ ఉన్న పశువుల కొట్టంలో ఉరి వేసుకున్నాడు. కొడుకు, కోడలు, మనుమడు గమనించి వెంటనే కిందకు దించి చూసే సరికి అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని ఇంటికి తరలించారు. మృతుని భార్య రాజమ్మ తన భర్త అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే పరిస్థితి లేకపోవడంతో వంగర పోలీసులు స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ం

# నిమ్మగడ్డ మల్లికార్జున్ కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే



**బయ్యారం/ఏప్రిల్ 11.(జర్నలిస్ట్ వార్త)** నిమ్మగడ్డ మల్లికార్జున్ చిన్న కుమార్తె కొంగర నర్మద గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి శనివారం హైదరాబాద్ మియాపూర్ లోని నిమ్మగడ్డ మల్లికార్జున్ స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.నర్మద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు,ఎమ్మెల్యే పిఆర్ఓ రాజేష్,నిమ్మగడ్డ రాంబాబు,పెండ్యాల బ్రహ్మయ్య,రాము, పెండ్యాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఎవరూ చేరలేదు

## - గ్రామ అధ్యక్షుడు చేకూరి మల్లేష్



**రాయపర్తి/, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
మొరిపిరాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదని గ్రామ పార్టీ అధ్యక్షుడు చేకూరి మల్లేష్ స్పష్టం చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామంలోని వృద్ధులను ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్ల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి, కాంగ్రెస్ పార్టీలో చేరితే లబ్ధులు కల్పిస్తామని కొందరు ప్రలోభపెట్టారని ఆరోపించారు. న్యూట్రల్‌గా ఉన్న వృద్ధులకు కండువాలు కప్పి 40 మంది చేరారని చెప్పుకోవడం వాస్తవానికి విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా మొరిపిరాల గ్రామానికి గణనీయమైన అభివృద్ధి జరగలేదన్నారు. గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులనే ప్రస్తుతం చేపడుతున్నారని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించగానే కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థిని పెట్టే పరిస్థితి లేకపోయిందని, ఏకగ్రీవ ఎన్నికల పేరుతో ఉప సర్పంచ్ పదవి తీసుకున్నారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లో నాయకులు చెప్పితే పార్టీ మారే పరిస్థితి లేదని, కాంగ్రెస్ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.
ఈ సమావేశంలో మండల నాయకులు యాకూబ్ రెడ్డి, బిట్కూరి మల్లేష్, ఏనుగ కుమార్, ఏనుగ వెంకటేశ్వర్లు, మాచర్ల రమేష్, నక్క శ్రీశైలం, వార్డ్ మెంబర్ కాయ్తోజ్ వరలక్ష్మి, నేతావత్ సోముల నాయక్, వెలిశాల ఉమా మహేందర్, వేల్పుల వెంకన్న, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, పెందోట శ్రీనివాస్, బి. సురేష్, నేతావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

## - ఎంసిపిఐ(యు) పార్టీ మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్




**రాయపర్తి/ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎంసిపిఐ(యు) పార్టీ మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వేలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మొక్కజొన్న కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తమ పంటను విక్రయించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2,400 మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకటించి, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలోనూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రవాణా ఖర్చులు రైతులకు భారంగా మారుతున్నాయని అన్నారు. గ్రామాల వద్దే కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు ఖర్చులు తగ్గడంతో పాటు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులు దళారులకు క్వింటాలుకు రూ. 1,800 చొప్పున అమ్మకాలు జరుపుతూ నష్టపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని, లేకపోతే రైతుల తరఫున పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతు నష్టపోకూడదు

## మక్క రైతులకు ఊరటగా కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## మహిళా సంఘాలకు ప్రాధాన్యండ అభివృద్ధి లక్ష్యంగా చర్యలు ఎమ్మెల్యే కడియం







**వేలేరు/హనుమకొండ బ్యూరో, ఏప్రిల్ 11:( జర్నలిస్ట్ వార్త)**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైతే ప్రభుత్వానికే నష్టం వచ్చినా రైతులను ఆదుకోవడంలో వెనుకడుగు ఉండదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు వ్యతిరేకంగా మార్కెట్‌లో మక్కలకు తక్కువ ధర లభిస్తోందని, దీంతో రైతులు ఎకరానికి సుమారు రూ.20 వేల వరకు నష్టపోతున్నారని తెలిపారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం స్వయంగా ముందుకు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తోందని, ఒక్క సీజన్‌కే వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ రైతు ప్రయోజనాల కోసం చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు పంటలను విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం ద్వారా వారికి ఉపాధి, ఆదాయం కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ భవనాలు వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. మల్లన్న గండి ఎత్తిపోతల పథకాన్ని జూలై 2026 నాటికి పూర్తి చేసి వేలేరు మండల రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మహేశ్వరి మృతికి కారణమైన వారిని

# కఠినంగా శిక్షించాలి

## -కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య.



**రాయపర్తి/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన గుగులోతు పూల్యా-రజిత దంపతుల కుమార్తె మహేశ్వరీ (చీట్టి) ఇటీవల అనుమానస్పదంగా మృతి చేందగా శనివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య గిరిజన సర్పంచులతో కలసి పరామర్శించారు.ఈ సందర్భంగా మహేశ్వరి మృతికి కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హిరానీ కిషన్ నాయక్,గోపాల్ నాయక్,బన్నా నాయక్,మోహన్ లాల్,రఘు నాయక్,స్వప్న విజయ్ నాయక్,దేవేందర్,రెడ్డి నాయక్,రమేష్,సంతోష్ నాయక్,లాలమ్మ,సోమ నాయక్,బికోజి నాయక్,బంజారా నాయకులు:- కమల్ సింగ్, మూణావత్ రవి,గుగులోతు యాకుబ్, భాద్యనాయక్,గుగులోత్ కిషన్, గుగులోతు వీరన్న, భూక్య యాకుబ్,జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సురక్షిత వెలుగులు

## రోడ్డు భద్రత వారోత్సవాలకు సర్వం సిద్ధం


**నేటి నుంచే ఆరు రోజుల కార్యాచరణ.**

**ప్రతి ఇంటికీ చేరనున్న అవగాహన**

**వర్ధన్నపేట/ఎప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):**
రక్తసిక్తమవుతున్న రహదారులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రోడ్డు భద్రత,జీవన భద్రత అనే నినాదంతో గ్రామ స్థాయి నుంచే చైతన్యం తీసుకురావడానికి సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. ఏప్రిల్ 13 నుంచి ఆరు రోజుల పాటు పల్లె పల్లెనా రోడ్డు భద్రత వారోత్సవాలను పండగలా నిర్వహించాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది.
గతంలో పట్టణాలకే పరిమితమైన ఈ అవగాహన సదస్సులు, ఇకపై నేరుగా గ్రామ సభల వేదికగా జరగనున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో అత్యధికులు గ్రామీణ యువత, సామాన్యులే ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.
గ్రామ సభ, కమిటీ ఏర్పాటు
వారోత్సవాల్లో తొలి రోజైన ఏప్రిల్ 13 ప్రతి ఊరిలో గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ కొలువుదీరనుంది. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఈ కమిటీ పని చేస్తుంది. సమాజంపై అవగాహన ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు, వైద్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గ్రామంలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించడం, యువతకు అవగాహన కల్పించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ప్రతి రోజూ ఒక ప్రత్యేక కార్యక్రమంతో ప్రజల్లో మార్పు తీసుకురావాలని నిర్ణయించారు. మొదటి రోజు కమిటీల ఏర్పాటు, ప్రమాణ స్వీకారం. రెండో రోజు,స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు శిక్షణ. మూడో రోజు,పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు, పెయింటింగ్ పోటీలు. నాలుగో రోజు,హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యతపై ప్రదర్శనలు.
ఐదో రోజు, రహదారి నిబంధనలపై కరపత్రాల పంపిణీ. ఆరో రోజు, ముగింపు వేడుకలు , ఉత్తమ డ్రైవర్లకు సన్మానం. ఈ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించి, తమ గ్రామంలో ప్రమాదాల సంఖ్యను తగ్గించే పంచాయతీలకు ఆదర్శ గ్రామ పురస్కారం తో తదితర అంశాలపై శ్రద్ధచుపనున్నట్లు ఓ ప్రకటన ద్వారా వివరించారు.

# అభివృద్ధి పథంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**తల్లాడ/ఏప్రిల్ 12 (జర్నలిస్ట్ వార్త):**
బిల్లుపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలనప్రజా ప్రగతి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో గ్రామంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వార్డుల వారీగా బజార్లను పరిశీలించి పిచ్చి మొక్కలను తొలగించడం, చెత్తాచెదారం లేకుండా రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. వీధి లైట్లు పనిచేయని చోట వాటిని మరమ్మతు చేసి నిరంతరం విద్యుత్ వెలుగు అందిస్తున్నామని వెల్లడించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా బోర్లు మరమ్మతులు, పైప్ లీకేజీలను సరిచేసి నిరంతర నీటి




సరఫరా కల్పిస్తున్నట్లు తెలిపారు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,



జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ సహకారంతో గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. సాయికుమార్, గుమస్తా లాజర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఎల్కతుర్తిలో ఘనంగా 199వ పూలే జయంతి వేడుకలు**





**ఎల్కతుర్తి/ఏప్రిల్ 12 (జర్నలిస్ట్ వార్త):**
మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బహుజన మహనీయుల జయంతివర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరిపారు.
ఈ సందర్భంగా అంబాల సుమన్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యం, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి బొంకూరి కార్తీక్ మాట్లాడుతూ, బహుజనులు ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. పూలేఅంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, జయంతివర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ వారి స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేకల కిషన్, ముఖ్య సలహాదారు ఆరెపెల్లి చంద్రమౌళి, మాజీ చైర్మన్ పాక రమేష్, ఎర్ర ప్రకాష్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు, అంబాల నాగేష్, అంబాల మల్లేష్, మారుపాక ప్రశాంత్, మాటూరి సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి








**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ సమీపంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. కులవివక్ష నిర్మూలనకు జీవితాంతం పోరాడిన మహానుభావుడిగా ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాన హక్కులు కలిగిన సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల రవి, మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, బీజేపీ జిల్లా నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, సీనియర్ నాయకులు కొట్టె శివ, పుట్ట దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రిపికా మహేష్, మల్లేపల్లి అనిల్, బొక్క రమేష్, కొట్టె విజయ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూలే ఆశయాలే సమాన సమాజానికి దారి



**వైరా/ఏప్రిల్ 12 (జర్నలిస్ట్ వార్త):**దేశ సామాజిక-రాజకీయ పరిస్థితిని సమూలంగా మార్చి స్వేచ్ఛ, సమానత్వం దిశగా దిక్సూచి చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని వైరా నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ సెంటర్‌లో పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పూలే-సావిత్రిబాయి పూలే త్యాగాలు నేటి బహుజనుల సామాజిక, రాజకీయ, విద్యా చైతన్యానికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. 1827లో మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన పూలే, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. 1873లో కుల నిర్మూలన లక్ష్యంగా సమాజాన్ని స్థాపించి సామాజిక సమానత్వానికి పునాది వేశారని తెలిపారు. సమాజానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా 1888లో ఆయనకు 'మహాత్మా' బిరుదు ప్రదానం చేయబడిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రకుల పేదల అభ్యున్నతికి అంకితభావంతో పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పూలే చూపిన మార్గంలో నడుస్తూ సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ మాజీ జిల్లా అధ్యక్షుడు, భీమ్ వారియర్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఉదయ్ స్వేరో, ఉపాధ్యక్షుడు వై. వెంకటేష్, జిల్లా నాయకులు కంకణాల శ్రీనాద్, ఇంఢ్ల మహేష్, కొలికపోగు గణేష్, మాడుగుల శరత్‌కుమార్, కోట సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు పల్లపు కొండ, మన్నే సత్యనందం, సీనియర్ పాత్రికేయుడు క్రిష్ణ, బహుజన యువ నాయకులు వంకాయలు సీతారామరాజు, తడికమళ్ళ ఉపేందర్, కాశిమళ్ళ వెంకటేష్, ఇంఢ్ల ఫణీంద్ర, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్నేని



**రాయపర్తి/ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):**
రాయపర్తి మండలం ఏ.కే తండాకు చెందిన జాటోత్ భద్రమ్మ , హమ్య నాయక్ దంపతుల కుమార్తె వంశీక (అనూష), ఉదయ్ కుమార్ ల వివాహ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ వివాహ మహోత్సవానికి మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
కళ్యాణ వేదికపై నూతన వధూవరులను ఆయన పుష్పగుచ్ఛం అందించి దీవించారు. ఈ కార్యక్రమంలో మార్నేని వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**- గ్రీన్ సిటీ సమీపంలో ఘటన - కేసు నమోదు చేసిన గీసుగొండ పోలీసులు**

**గీసుగొండ/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):**
**మద్యానికి బానిసైన ఓ యువకుడు అతి**గా మద్యం సేవించి మృతి చెందిన ఘటన గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ ఎల్బీనగర్ శాంతినగర్‌కు చెందిన మహమ్మద్ అసిఫ్ (32) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో 100 ఫీట్ల రోడ్డు సమీపంలోని గ్రీన్ సిటీ రోడ్ నంబర్ 4 పక్కన మద్యం సేవించాడు. మత్తులో ఉన్న అసిఫ్. రోడ్డు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రమాదవశాత్తు పడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతుడి సోదరుడు ఎం.డి. అంజాద్ పాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**- అణగారిన వర్గాల విముక్తికి ఆయన కృషి మరువలేనిది**

**- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు**



**వర్ధన్నపేట/ఎప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త):**
అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్య ద్వారా సామాజిక విముక్తికి బాటలు వేసిన తొలితరం విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ యువజన సంఘం యూత్ అధ్యక్షుడు మరుపట్ల వేణు కొనియాడారు. శనివారం పూలే జయంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ బత్తిని దశరథం, ఉప సర్పంచ్ మంద సుకన్య అమరేందర్, కమిటీ ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్యలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష, సామాజిక దోపిడీపై పోరాడి, స్త్రీల కోసం ప్రథమంగా పాఠశాలను స్థాపించిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. 1848లో బాలికల పాఠశాల, 1864లో వితంతువుల కోసం ఆశ్రమం, 1873లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువజన సంఘం నాయకులు మరుపట్ల మస్తాన్, శ్రీకాంత్, వంశీ, రాజు, అజీమ్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి సభ విజయవంతం చేయాలి

### బీఎస్పీ మండల అధ్యక్షులు బుసుమల్ల రాజు

**భీమదేవరపల్లి/ఏప్రిల్11 (జర్నలిస్ట్ వార్త):** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ విజయవంతం చేయాలని బీఎస్పీ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ముల్కనూర్ లో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14న కరీంనగర్ మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో జరిగే బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో జేరిపోతుల రవీందర్, డ్యాగల వెంకటేష్, వేల్పుల రాజు బుసుమల్ల రాజు, తాడూరి చిరంజీవి, వడ్డెపల్లి కిషన్, రవి పాల్గొన్నారు

## "మన ఊరు మన బడి" నినాదంతో గ్రామంలో చైతన్యం




**భీమదేవరపల్లి/ఏప్రిల్11 (జర్నలిస్ట్ వార్త):** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో శనివారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికలు, ఎంపీపీఎస్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించి బడి బాట కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు పెంపు, పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా నాణ్యత మెరుగుదలపై దృష్టి సారిస్తున్నారు. "మన ఊరు మన బడి" నినాదంతో గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అర్హత గల ఉపాధ్యాయుల సేవల గురించి ప్రజలకు వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే




**రాయపర్తి/ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సూర్య తండాకు చెందిన కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ కుమార్తె వంశీకఉదయ్ కుమార్‌ల వివాహం వర్ధన్నపేటలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని మహాలక్ష్మి గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, నంగునూరి అశోక్, కుందూరు గోపాల్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, చిర్ర మల్లయ్య, చెవ్వ కాశినాదం, ఎనగందుల మురళి, మునవత్ సోమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

### 16మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**సూర్యాపేట, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త)**సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ నిద్ర మత్తులోనే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు అంటున్నారు.



## బాటసారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

### చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట/ఏప్రిల్ 11(జర్నలిస్ట్ వార్త);** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా బాటసారులకు,



ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గవ్యాప్తంగా మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శోభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి, వివిధ విభాగాల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వానికి పూలే మార్గదర్శి

### ముల్కనూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి/ఏప్రిల్11 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, మండల చైర్మన్ కొలుగూరి రాజు నేతృత్వంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ బ్యాగల డి.సారయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా సాధికారత కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు "సత్యశోధక్ సమాజ్" అనే సంస్థను స్థాపించినట్లు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపూర్వమని అన్నారు. అలాగే, మహాత్మ జ్యోతిరావు పూలే మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, డాక్టర్ ఎదురులపురం తిరుపతి, ఎమ్మార్పీ, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాట్ల



వెంకటస్వామి, మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పేలా ప్రకాష్, మాడుగుల అశోక్, మాజీ సర్పంచ్ గోనెల సంపత్ ముదిరాజ్, ఊస కోయిల ప్రకాష్, సుంచు రాంబాబు, దొంతర బోయిన రవి ముదిరాజ్, సుంచు ఐలయ్య ముదిరాజ్, తాళ్లపల్లి మధుకర్, అడ్వకేట్ రేణిగుంట్ల బిక్షపతి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి తూముల సదానందం, కాంతారావు, కాంగ్రెస్ నాయకులు మాడుగుల కొమురయ్య, అంబాల చక్రపాణి, బొల్లంపల్లి సంపత్, కనుక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

### - కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి/ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):** పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ తోట సోమనర్సయ్య, వార్డ్ సభ్యులు ఈదనూరి కళ్యాణి, గిద్ద రజిత, చివన బోయిన పద్మ, కునుసోత్ జ్యోతి తదితరులతో పాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, అలాగే మొరిపిరాల గ్రామానికి చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.
వీరు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయన వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని, గ్రామీణ స్థాయిలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పాలకుర్తి ప్రాంతంలో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, కుందురు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

### ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జర్నలిస్ట్ వార్త):** రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు